పశ్చిమ దేశాలంటే నాన్నగారికి ప్రాణం. అందుకే ఆయన నాకు పశ్చిమ అని పేరు పెట్టారు.

నాకు పదకొండేళ్ళప్పుడు నాన్నగారు పశ్చిమ జర్మనీ వెళ్ళారు. నాకు పన్నెండో ఏట అమ్మ, నేను, తమ్ముడు అక్కడికి వెళ్ళాం.

ఆ దేశం నాకు స్వర్గంలా అనిపిస్తే మేముండే పశ్చిమ బెర్లిన్ నగరం నందనవనంలా తోచింది. అక్కడే గ్రాడ్యుయేషన్ చేశాను నేను.

ఆ సంస్కృతి వేరు. ఎందరో మగ పిల్లలు నా చుట్టూ తిరుగుతూ డేటింగ్ కోసం నన్ను వేధించేవారు. కంటికి కనిపించే మనిషికున్న ప్రాధాన్యత, కన్పించని శీలానికి లేక పోవడంవల్ల అక్కడ ఆడపిల్లకు పెళ్ళి సమస్య కానే కాదు.

అమ్మకక్కడి వాతావరణం నచ్చలేదు. నన్నింటికి పంపించేయమనేది. నాన్నగారికీ మన సంప్రదాయమే ఇష్టం. అయితే ఆయన నాతో "సంప్రదాయం గొప్పదైతే ఏ వాతావరణంలోనైనా మనగలగాలి. నేనిక్కడ వుంటూ మద్యం, గోమాంసం జోలికి పోనట్లే నువ్వూ పవిత్రతకు ప్రాధాన్యత నివ్వాలి" అన్నారు. అది సందేశంలా కాక, సవాలులా తోచింది నాకు. కానీ అక్కడి వాతావరణంలోని ఉద్రిక్తతలో పవిత్రతకు నిర్వచనం మార్చాలనిపిస్తుంది.

## వసుంధర

నా విషయంలో జర్మన్‌బాయ్ ఫ్రెండ్స్ పెద్ద మనిషి తరహాగా వుండేవారు. చివరకు షేక్ హ్యాండ్ మానేసి నమస్కరించడం కూడా వాళ్ళలవాటు చేసుకున్నారు. కానీ అహమ్మద్ అనే ఇరానీ మిత్రుడు నా దగ్గర బాగా చనువు తీసుకునేవాడు. స్త్రీ పురుషుల ఏకాంతం గురించి నాతో చాలా పచ్చిగా మాట్లాడేవాడు. ఎంత తప్పించుకుందామన్నా అతడితో ఏకాంతం తప్పేది కాదు నాకు.

"స్త్రీ పురుషుల ప్రేమకు శారీరక సంబంధమే పరాకాష్ఠ. మన ప్రేమ పరాకాష్ఠకు చేరుకోవాలి" అనేవాడతడు పట్టుదలగా.

"నాకు నువ్వంటే ప్రేమలేదు" అన్నాను చాలా సార్లు.

"ఇద్దరికీ సరిపడ ప్రేమ నాకుంది. అయినా నాపై నీకు ప్రేమ లేదనుకుంటే అది నీ భ్రమ. ఒక్కసారి మనం దగ్గరవుదాం. ఆ తరువాత నుంచి



నీవు కోరి నాదగ్గరకు రాకపోతే అప్పుడే నీకు నాపై ప్రేమలేనట్లు!'' అన్నాడతడు.

ఎలా మాట్లాడినా తన అవసరం తీరే విధంగా సంభాషణ మార్చగలడతడు. అయితే మాటల్లో తప్ప చేతల్లో అసభ్యత లేని అతణ్ణి నేనేమీ అనలేక పోయే దాన్ని.

ఇలాంటి పరిస్థితుల్లో చందన్ బెర్లిన్ వచ్చాడు. అతడిదీ విజయవాడే! అతడు నాకు బాగా తెలుసు. నాకంటే ఎనిమిదేళ్ళు పెద్ద. సినిమాల ప్రభావమో ఏమో విజయవాడలో అతణ్ణి చూసినప్పుడల్లా ప్రేమిం చాలనిపించేది నాకు.

చందన్ బెర్లిన్ వస్తున్నట్టు ముందుగా అతడి తండ్రి మా నాన్నగారికి ఉత్తరం వ్రాశారు. నాన్న గారతడికి అవసరమైన ఏర్పాట్లన్నీ చేశారు. వచ్చిన రోజున మా ఇంట్లోనే వున్నాడతడు. ఆ తరువాత కూడా అప్పుడప్పుడూ మా యింట్లో ఫోంచేస్తుండే వాడు.

చందన్ అప్పుడింకా ఆకర్షణీయంగా వున్నాడు. అతడి సత్ప్రవర్తన, సంస్కారం నన్ను ముగ్ధురాలిని చేశాయి. పదేళ్ళప్పుడు నాలో చెలరేగిన అర్థం తెలియని ప్రేమ భావాలిప్పుడొక స్పష్ట రూపాన్ని ధరించాయి. ఇప్పుడు నా వయసు పద్దెనిమిది మరి!

నేనతణ్ణి ప్రేమిస్తున్నానని తెలుసుకుందుకు వారం రోజులు పడితే, ఆ విషయమతడికి చెప్పడానికి నెల్లాళ్ళు పట్టింది.

"మన పెళ్ళి జరగదు'' అన్నాడు చందన్ నిర్మొహమాటంగా.

"ఎందుకని?''

"మన కులాలు వేరు''

"ఇంకా నువ్వు కులాన్ని నమ్ముతావా?''

"నీ కులమేమిటో నీకు తెలుసు. నాకులమేమిటో నాకు తెలుసు. ఇంకా నువ్వెందుకాశ్చర్య పోతున్నావో నాకు తెలియదు'' అన్నాడతడు.

అతడు చెప్పింది నిజమే! భారతదేశం ఉన్నంత కాలం కులాలు వుంటాయి. కులాల ప్రాతిపదికగా రాజకీయ పక్షాలు, కులాల పేరుతో సంఘాలు, సభలు, సమావేశాలు ఏర్పడడం అవమానకరంగా భావించనంతకాలం మన దేశంలో కులం బ్రతుకు తుంది.

"నాకోసం కులాన్ని మర్చిపోలేవూ?''

"అయాంసారీ!'' అన్నాడతడు.

"ఒక్క సారితో నా ప్రేమను కొట్టి పారేశావు'' అన్నాను.

"నీది ప్రేమ కాదు. ఆవేశం...''

నేను నవ్వి "నువ్వు నా ప్రేమను కాదంటే అవమానావేశంతో కోపంరావాలి. కానీ నా ప్రేమ ఆవేశాన్ని చంపేసింది'' అన్నాను.

"నీలో రెండు రకాల ఆవేశాలుంటే ఒక ఆవేశం మరో ఆవేశాన్ని జయించి వుండవచ్చు'' అన్నాడతను.

నాకు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. అతడు నన్ను తిరుగుబోతుగా అభివర్ణిస్తున్నాడు. నా పవిత్రత గురించి అతడికి తెలియజెప్పాలని, "ఒక్కసారి నేనెలాంటి దాన్నో నా బాయ్ ఫ్రెండ్స్ నడిగి తెలుసుకో. వాళ్ళంతా నాకు నాలుగడుగుల దూరంలో నిలబడి చేతులు జోడించి నమస్కరిస్తారు తప్ప షేక్ హ్యాండ్‌కూడా ఇవ్వరు'' అన్నాను.

నన్ను వదుల్చుకోవాలన్నట్లుగా అతడు, "అయితే నాకబుచేశాకే మళ్ళీ నిన్ను కలుసు కుంటాను'' అని వెంటనే వెళ్ళిపోయాడు. ఆ తర్వాత అయిదు వారాల తర్వాత అతడు మా ఇంటికి వచ్చాడు.

అప్పుడు అమ్మ, నాన్నగారు, తమ్ముడు ఊరికి బాగా దూరంగా వున్న బుద్ధుడి గుడికి వెళ్ళారు. నాకు తలనొప్పిగా వుంటే ఇంట్లో వుండిపోయాను.

విషయం తెలిసి చందన్ వెళ్ళిపోతానంటే, "నిన్ను చూడగానే నా తలనొప్పి పోయింది. బహుశా నా ప్రేమ నిజమైనదేమో!'' అన్నాను.

చందన్ అదోలా నవ్వి, "నన్ను మన్నించు, నీ స్నేహితులు నీ గురించి చాలా గొప్పగా చెప్పారు. అందరికీ నీమీద ఆశ వుంది. అందని పండువని బాధ పడుతున్నారు'' అన్నాడు.

"ఆ అందని పండు నిన్నే ప్రేమించింది.''

"ప్రేమ అంటే చాలదు. నమ్మకం వుండాలి''

సమర్పించుకోగలవా?''

తెల్లబోయాను, అయితే నా బుర్ర చురుగ్గా పని చేసింది. నా ప్రేమ ఈ నాటిది కాదు. అది నిరూపించుకునేందుకు చందన్ ఓ అవకాశ మిస్తున్నాడు. మళ్ళీ ఇలాంటి అవకాశ మొస్తుందో రాదో!

"చందన్! ఈ క్షణం నుంచీ నేను నీ దాన్ని!'' అన్నాను చటుక్కున.

ఒక ఆడ పిల్లనుంచి ఇలాంటి ఆహ్వానం మగాడికి అరుదు. కానీ, చందన్ సంస్కారం అదృష్టానిక్కూడ లొంగదు.

అతడు నిట్టూర్చి, "సారీ పశ్చిమా! నువు నిజంగా అమాయకురాలివి. నిన్ను నేను మోసగించలేను'' అన్నాడు.


"పదేళ్ళ వయసులో నాకు నువ్వంటే ప్రేమ పుట్టింది. నువ్విక్కడకు రావడంతో ఆ ప్రేమ బలాన్ని పుంజుకుంది. నేనమాయకురాలినే కావచ్చు. అంతమాత్రాన నా ప్రేమకు విలువివ్వవా?'' అన్నాను బాధగా.

"నీతి ఆడదానికే కాదు. మగాడికీ వుండాలి. పాశ్చాత్య దేశాలు వెళ్ళినా నా పవిత్రతను నిలుపు కుంటానని అమ్మా నాన్నలకు మాటిచ్చాను. ఇక్కడింకా రెండు సంవత్సరాలుండాలి. అంతకాలం నా పవిత్రతను నిలబెట్టుకుని మన దేశానికి తిరిగి వెళ్ళాక మా కులం అమ్మాయిని పెళ్ళి చేసుకుంటాను. నీ ప్రేమతో నన్ను గౌరవించావు. నీకు దూరంగా వుండి ఆ గౌరవాన్ని నిలబెట్టు కుంటాను'' అన్నాడతడు.

ఆ తర్వాత నేను క్రమంగా అతణ్ణి ఆలోచనల్లోంచి తప్పించాను.

ఇండియా వచ్చాక ఇరవై నిండకుండానే నా పెళ్ళి జరిగింది. శ్రీవారిదీ విజయవాడ. ఎమ్మెస్సీ ఎలెక్ట్రానిక్స్ ఫస్టుక్లాసులో పాసై విజయవాడలోనే ఎలెక్ట్రానిక్ వస్తువులమ్మే దుకాణం పెట్టారాయన. చదువును, వ్యాపారాన్ని ముడిపెట్టిన అతికొద్ది మంది ఆధునికుల్లో ఆయనొకరు!

ఆయనకు నా ఫారిన్ అనుభవాలన్నీ తెలుసు. నేను చెప్పినవన్నీ నమ్మారాయన. ఆయనకు నేనంటే చాలా ఇష్టం.



# కులసంస్కారం

అన్నాడతడు చటుక్కున.

"లేదని ఎవరన్నారు?''

"అయితే పెళ్ళికి ముందే నిన్ను నాకు

మా పెళ్ళి జరిగిన ఏణ్ణర్థానిక్కాబోలు ఓ రోజు ఉదయం మా ఇంటికొచ్చాడు చందన్. అతణ్ణి చూసి నేనాశ్చర్యపోయాను.

"ఇండియా ఎప్పుడొచ్చావ్?" అన్నాడు.

"అనుకున్న కంటే ఆలస్యంగా వచ్చినా సమయానికే వచ్చాను" అన్నాడతడదోలా.

"ఉండు. మావారికి ఫోన్ చేస్తాను. ఆయనిప్పుడు షాపులో వుంటారు."

"అవసరం లేదు. మా మనుషులాయన్ను తీసుకు వస్తూంటారు."

"నీ మనుషులేమిటి? ఆయన్ను తీసుకురావడమేమిటి?"

"బజార్లో మీ షాపు నేలమట్టమయింది. మీవారికీ చావుదెబ్బలు తగలాల్సిందే — నేనే ఆపాను" అన్నాడు చందన్.

"ఏమయింది?" అన్నాను కంగారుగా.

"అయితే నీకింకా తెలియదన్నమాట. మీ కులం వాళ్ళు మా కులం ఎమ్మెల్యేని నడిరోడ్డు మీద దారుణంగా హత్య చేశారు. అందుకని మా కులం వాళ్ళందరూ..."

అతడింకా ఏదో చెప్పబోతూండగానే, "పాత స్నేహాన్ని గుర్తుంచుకునిమావారిని రక్షించినందుకు చాలా థాంక్స్ చందన్! వారింటికి క్షేమంగా చేరుతారంటావా?" అన్నాను కంగారుగా.

అతడదోలా నవ్వి, "ఎందుకు చేరడు? ఇక్కడ భార్యకు జరగబోయే మానభంగాన్నాయన కళ్ళారా చూడ్డానికి ఆరోగ్యంగా వుండాలి కదా!" అన్నాడు.

అసలు విషయం అర్థంకావడానికి కాసేపట్టింది.

ఇప్పుడు చందన్ నాకు మానభంగం చేయాలని వచ్చాడు.

కన్నెపిల్లగా నేనే కోరితే కాదని తన సంస్కారం ఋజువు చేసుకున్న చందన్ ఇప్పుడు కులద్వేషంతో నన్ను చెరచాలని వచ్చాడు.


నా ప్రేమ అతడింకా కోరుతూంటే అదిప్పుడు తీరుతోంది. కానీ, నాకు దగ్గర కావాలన్న అతడి కోరిక ద్వేషంలోంచి పుట్టింది. అంటే ప్రేమకూ, ద్వేషానికీ పరాకాష్ఠ ఒక్కటే! ప్రేమనూ, ద్వేషాన్నీ ఒకటి చేయగల ఆ గొప్పతనం కులసంస్కారానిదని నాకు తెలుసు. కానీ దాన్ని నేను కుసంస్కారమని మాత్రమే అనగలను.

ఆ తర్వాత మా యింట్లో ఏం జరిగిందో అప్రస్తుతం. నేను బతికానో, చచ్చానో, ఉరిపోసుకున్నానో అనవసరం.

ఏ కు(ల)సంస్కారం పరిస్థితులనింతవరకూ తీసుకొచ్చిందో అర్థం చేసుకుని,దాన్ని సమూలంగా నాశనం చేయడానికి నడుం కట్టడం బాధ్యతగా భావించనంత వరకూ నా సాటి వారులెవ్వరికీ ఈ కథ చదివేక కూడా నా గురించి ఒక్క కన్నీటి బొట్టు కానీ, వేడి నిట్టూర్పు కానీ విడిచే అర్హత మాత్రం లేదని సవినయంగా మనవి చేసుకుంటున్నాను.

●

## వారం వారం



# ఆత్రేయ చమత్కారం

ఆచార్య ఆత్రేయ సినీ రంగంలో అడుగు పెట్టక ముందు నాటక రంగంలో రచయితగా, నటుడుగా, దర్శకుడుగా సుప్రసిద్దులు. ఆ రోజుల్లో ఆంధ్ర నాటక కళా పరిషత్తులో వరుసగా మూడు సంవత్సరాలు బహుమతులు సంపాదించి 'హ్యాట్రిక్' సాధించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఆయన చిత్ర పరిశ్రమలో అడుగు పెట్టిన తరువాత కూడా కొన్ని పాత్రలు ధరించారు. 'కోడెనాగు'లో ఆయన ధరించిన ఉపాధ్యాయుని పాత్ర చాలా మందికి గుర్తుండే వుంటుంది.

ఇటీవల 'భామా కలాపం' అనే చిత్రంలో ఆయన చికిత్సకోసం హాస్పిటల్‌కి వెళ్ళే పేషెంటుగా చిన్న పాత్రలో కనిపించారు. ఆయన కనిపించినంత సేపూ ప్రతిమాటలోనూ నవ్వుల పువ్వులు కురిపించారు. వచ్చిన పేషెంటు ఆత్రేయ అని తెలిసిన నర్సు 'సిరంజి మీద పాట రాయండి' అని అడిగింది. 'నేను సిరంజి మీద రాయలేను - పేపరు మీద రాస్తుంటాను' అంటారు.

ఇలా రాయడం గురించి ఉత్తరం కూడా రాయడానికి బద్ధకించే ఆత్రేయ ఎన్నో చమత్కారాలు చెప్తుంటారు.

ఒకసారి శ్రీ మోదుకూరి జాన్సన్ ఆత్రేయగార్ని కలిసి పిచ్చాపాటీ మాట్లాడుతూ -

'నేను మీ అడుగు జాడల్లోనే నడుస్తున్నాను. నిర్మాత ముందుగా డబ్బిస్తే కాని రాయడం లేదు గురువుగారూ' అన్నారట.

'పిచ్చివాడా - నేను డబ్బిచ్చినా రాయడంలేదు. ఆ సంగతి నీకు తెలియదేమో పాపం' అన్నారట ఆత్రేయ నవ్వుతూ.

వయస్సు పైబడ్డానికి ఒప్పుకోని మనసు కవి కొంతకాలం క్రితం తల నల్లగా కనిపించడానికి ఆయుర్వేదానికి చెందిన ఒక తల నూనె వాడేవారట. తల పండని ఆత్రేయను చూసి వేటూరి సుందరరామ్మూర్తిగారు ఆ తలలోని రహస్యం ఏదో తనక్కూడా చెప్పమన్నారట. కొంత కాలం అయిం తరువాత నిగనిగలాడుతున్న నల్లని జుట్టుతో వచ్చిన సుందరరామ్మూర్తి గారికి తల పండిన ఆత్రేయగారు కనిపిస్తే 'ఈ మధ్య మీరు ఆ తల నూనె రాయడం లేనట్టుందే' అని అడిగారట. దానికి బదులుగా ఆత్రేయగారు 'అవును - నువ్వు రాయడం మొదలు పెట్టిం తరువాత నేను రాయడం మానేశాను' అన్నారట ధ్వని గర్భితంగా.

- పైడిపాల

